

ఏటూరునాగారం : బీఆర్ఎస్‌లోచేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి



తాడ్వాయి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న జగదీశ్

# బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర

- **పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు**
- **ఆహ్వానించిన నాగజ్యోతి, కాకులమర్రి**

ఏటూరునాగారం, నవంబర్ 18 : మండలంలోని చల్పాక గ్రామానికి చెందిన వివిధ పార్టీలు, గిరిజన సంఘానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో శనివారం పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తామంతా పార్టీలో చేరుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఇకనుంచి బీఆర్ఎస్ బలోపేతంలో భాగస్వాములవుతామన్నారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాటితో పాటు, మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఆలం స్వామి, వట్టం శివకుమార్, జజ్జరి శంకర్, చింత చింటూ, పీరీల శాంతయ్య, మడవి భాను, మాధవి, దేవయ్య, మడకం భీమక్క, లక్ష్మి, పూనం జోగయ్య, సోడె భీమయ్య, ఊకే భీమయ్య, కోరం పాండు, మడకం మంగయ్య, రాజు, పూనెం జోగయ్య తదితరులున్నారు.

**యూత్ కాంగ్రెస్ నాయకులు..**

తాడ్వాయి : సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎట్టి జగదీశ్ అన్నారు. మండలంలోని కామారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. చేరిన వారిలో సోలం రాము, పాయం సాయినాథ్, ప్రేమ్, నర్సయ్య, సాంబయ్య, రాజన్న, లక్ష్మయ్య, భిక్షపతి, శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, బంగారు సాంబయ్య, మనోజ్‌రెడ్డి, వంశీ, నిఖిల్, రంజిత్, నవీన్, దిలీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇలా త్రిపాఠి, పక్కన సవిన్ బన్సల్, ఆర్వో అంకిత్

### ఈవీఎంల రెండో విడుత

# ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు టౌన్, నవంబర్ 18 : ఈవీఎంల రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు సవిన్ బన్సల్, పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్‌ను రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్ తో కలిసి నిర్వహించారు. జిల్లాలో 378 చొప్పున బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 424 వీవీ ప్యాట్స్‌కు హైదరాబాద్‌లోని ఎన్ఐసీ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో ములుగు నియోజకవర్గానికి చెందిన ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయభాస్కర్, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, ఈడీఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగజ్యోతి గెలుపు ఖాయం

**రాష్ట్ర నాయకుడు మురళీధర్‌రావు**



మాట్లాడుతున్న మురళీధర్‌రావు

వెంకటాపూర్, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఉద్యమ బిడ్డ, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని రాష్ట్ర నాయకుడు సూర్యనేని మురళీధర్ రావు అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే నాగజ్యోతిని గెలిపిస్తాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ములుగును జిల్లాగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. చిన్న వయసులోనే ప్రజాసేవలో తల్లిదండ్రులను కోల్పోయిన నాగజ్యోతి సర్పంచ్ నుంచి జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎదిగిందన్నారు. గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు సూర్యనేని ప్రసాద్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామి, మేడారం డైరెక్టర్ తండా రమేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, అజ్మీరా హరీశ్, వీరగాని సాంబయ్య, సుదర్శన్, అంతటి రాము, రాజుకుమార్, తిరుపతి, రాజయ్య, వీరస్వామి, దశరథం, యాదయ్య, రాజు, శ్రీహరి, సదయ్య, రాజయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని కాపాడబోయి..

**విద్యుదాఘాతంతో యువకుడు మృతి**



పోరిక సురేశ్ (ఫైల్)

ములుగు రూరల్, నవంబర్ 18 : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన తల్లిని కాపాడబోయి తనయుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన మండలంలోని పత్తిపల్లి గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోరిక రజిత ఉదయం ఇంటి వద్ద ఉన్న జే వైర్‌పై బట్టలు ఆరేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై కేకలు వేసింది. ఇంట్లో పడుకొని ఉన్న కొడుకు పోరిక సురేశ్ (22) హుటాహుటిన తల్లి వద్దకు చేరుకొని ఆమెను కాపాడేందుకు ప్రయత్నించగా విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యంలో మృతి చెందాడు. కాగా, తల్లి రజిత స్వల్ప గాయాలతో బయటపడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తనను కాపాడే ప్రయత్నంలో కళ్ల ముందే కుమారుడు చనిపోవడంతో రజిత కన్నీరుమున్నీరుగా విలపించింది. కాగా, ఒడిశాలోని లా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ చేస్తున్న సురేశ్ ఇటీవల దీపావళి పండుగకు ఇంటికి వచ్చినట్లు తెలిసింది.

### అక్రమ మద్యం స్వాధీనం

వాజేడు, నవంబర్ 18 : మండలంలోని మండపాకకు చెందిన కుంచాల కోటమ్మ హోటల్‌లో మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చావాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం హోటల్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు శనివారం తనిఖీ చేశారు. రూ. 4,092 విలువ చేసే 13 బీర్లు, 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కోటమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు

గోవిందరావుపేట, నవంబర్ 18 : గొత్తికోయగూడేలకు కొత్త వ్యక్తులు వస్తే ఆశ్రయం ఇవ్వొద్దని పస్రా ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. మండలంలోని మచ్చాపూర్ గ్రామ అటవీ సమీపంలోని గొత్తికోయగూడేన్ని శనివారం ఎస్సై సందర్శించారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కొత్త వ్యక్తులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, శాఖా పరంగా సహకరిస్తామని ఎస్సై భరోసానిచ్చారు.



గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై మస్తాన్



పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడుతున్న ముస్లిం నాయకులు

# ఎమ్మెల్సీని కలిసిన ముస్లిం నాయకులు

ములుగు రూరల్, నవంబర్ 18 : హోం మంత్రి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముస్లిం నాయకులు శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఖాసీం, యాకూబ్, సాజిద్, యూనుస్, పాషా, ఇమ్రాన్, ఇలియాజ్, ఉమర్ తదితరులున్నారు.



తాడ్వాయి : మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వెంకటాపూర్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# గడపగడపకూ తిరుగుతూ..

- **బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**
- **అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ**
- **నాగజ్యోతిని గెలిపించాలని వినతి**

తాడ్వాయి, నవంబర్18 : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గడపగడపకూ తిరుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని మేడారం, రెడ్డిగూడెం, మండలకేంద్రం, కాటాపురం, బీరెల్లి, లింగాల, బందాల, రంగాపురం, దామరవాయి తదితర గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నదెవరో ప్రజలు గమనించాలని కోరారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీకి ప్రజాబలం ఉన్నదని, అభివృద్ధి చేస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, నాయకులు సాంబయ్య, మనోజ్, వంశీ, రోషయ్య, రమేశ్, గంగరాజు, విజయ్, చంద్రయ్య, అనిల్, దేవేందర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రనిధులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వెంకటాపూర్, పాలంపేట, నల్లగుంట గ్రామాల్లో సర్పంచ్‌లు మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, మెడబోయిన్ అశోక్, డోలి రజితా శ్రీనివాస్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, మాజీ మండలాధ్యక్షుడు కూరెళ్ల రామాచారి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడపగడపకూ మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పుతిలిబాయి, చంటి భద్రయ్య, మెట్టు సురేశ్, రాజేందర్, గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.